ASTROLOGY :

"THY GROPING IN THE DARK when prof B R the great astrologer of Calcutta is back again at your service. Have your problems about Health Marriage Service bright and dark days for business etc etc solved through him. One year reading detailed Rs 7/ replies to 5 questions Rs 3/-

Send date and time of birth or time of writing the letter

Prof D BIR, Palmist and Astrologer,
3, Mangoe Lane, Calcutta

ఆంధ్రపత్రిక

విజయ సింధూరము
రసాయన
స్త్రీలకు హిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు:- ఏలూరు

The Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 35 No 87 MONDAY 28th JUNE 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ఉభయులూ అంగీకరించిన ప్రాతప్రతిపాదనలపై భారత-హైద్రాబాద్ ఒడంబడిక

పడమటి బెర్లిన్ నగరవాసులకు విమానాలద్వారా ఆహారపదార్థాల సప్లయి

సోవియట్ రష్యా దిగ్బంధన విచ్ఛిత్తికి పాశ్చాత్య మిత్రమండలి ఎత్తు

బెర్లిన్, జూన్ 26 సోవియట్ రష్యా దిగ్బంధనకు గురియై, నిత్యజీవితావసర వస్తువులు గూడ లభించక నానాఅవస్థలు పడుచున్న పడమటి బెర్లిను పౌరులకు, విమానములద్వారా ఆహారపదార్థములను సప్లయి చేయుటకు, పాశ్చాత్య మిత్రమండలి రాజ్యములు నిశ్చయించుకొన్నవి.

యూరపులో అమెరికన్ విమానములు ఎక్కడెక్కడ వున్నాసరే అవి అన్నీ వెంటనే రప్పింపబడి, పడమటి బెర్లినకు సప్లయిలను చేరవేయుటకే వినియోగింపబడునని, అమెరికన్ మిలిటరీ ప్రభుత్వం తాబూకు ఒక వున్నతోద్యోగి వెల్లడించెను. రేపు పోనుహారనుకాడు సుమారు 100 విమానములు, వీటిలో ఎక్కువగా డకోటా విమానములు అహార పదార్థములతో, తదితర జీవితావసర వస్తువులతో నింపబడి, ఫ్రాంక్ ఫర్ట్ నందలి రెయిన్‌మాన్ విమానాశ్రయము నుండి పడమటి బెర్లినకు బయలుదేరునని అమెరికన్ సైనికోద్యోగి ఒకడు వెల్లడించెను.

పాశ్చాత్య మిత్రమండలి అక్రమిత బెర్లిన్ ప్రాంతములపై మొన్న గురువారం నుండి జీవితావసర వస్తువుల సప్లయి గూడా నిలిపి వేయుచు సోవియటు రష్యా ప్రయోగించుచున్న దిగ్బంధనను భేదించుటకు పాశ్చాత్యరాజ్యములు చేసిన తొలిప్రయత్న

(8-వ పేజీ చూడుడు)

రాజోరీలో దుండగుల దురంతాలు

భారత సేనలకు ముస్లిం యువతి కృతజ్ఞత

జమ్మూ, జూన్ 26 రాజోరీ నుండి రక్షింపబడిన ఒక ముస్లిం యువతి భారత సైన్యమునకు తన కృతజ్ఞత తెల్పుచు, పాకిస్థానునుండి వచ్చిన దుండగీండ్రు తమకు సహాయము చేయని ముస్లిములనందరినీ చిత్రహింసలపాలు జేసిరనీ, తన తల్లిదండ్రులను చంపి, తన నగలను దోచుకొని, ఆఖరికి తన మానమునుకూడ భంగపరచిరని చెప్పెను రాజోరీ నాక్రమించిన దుండగీండ్రు చేసిన ఘోరచర్యలను కళ్లారా చూచుటకు రావలసినదని ఆమె జిన్నాకు విజ్ఞప్తిచేసినది.

ఢిల్లీ మేజస్ట్రీటు కోర్టులో ఫైళ్ల దొంగతనం

న్యూఢిల్లీ, జూన్ 26 పి ఎస్ భానో అను ఒక ఢిల్లీ మేజస్ట్రీటు కోర్టులో పాయి పాలేసిన కేసులకు సంబంధించిన పత్రములు దొంగిలింపబడినవి.

ఢిల్లీలోని నైజాం ఏజెంట్ జనరల్ విశ్వాసం

తిరిగి సంప్రతింపులు జరుపుటకు

రాజాజీ, నెహ్రూల కలిసెదనని యార్ జంగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 26 "ప్రస్తుత ప్రతిపాదనలనే కొద్దిగా సవరించడం ద్వారా భారత-హైదరాబాదు ప్రభుత్వములకు త్వరలోనే సమాధానము కుదరగలదని నేను ఆశించుచున్నాను" అని ఇక్కడి హైదరాబాదు ఏజెంట్ జనరల్ నవాబ్ నైన్ యార్ జంగ్ "సెంట్రల్ ఫీచర్సు" ప్రతినిధితో సంభాషిస్తూ వెల్లడించారు.

సంభాషణలను తిరిగి ప్రారంభించేనిమిత్తం వెంటనే తాను భారత ప్రధానామాత్యుడు పండిట్ జవహర్లాలు నెహ్రూను, గవర్నర్ జనరలు శ్రీ రాజగోపాలాచారిగారిని కలుసుకొనబోవుచున్నానని వీరు ప్రకటించారు తాము క్రొత్త ప్రతిపాదనలను వేటినీ తీసుకొనిరాలేదని పాత ప్రతిపాదనలనే దాదాపుగా ఉభయపక్షాలూ అంగీకరించెనని వీరు చెప్పారు.

ఐక్యరాజ్యసమితి కాశ్మీరు కమీషను కలుసుకొనే ఉద్దేశ్యం తమకుగాని తమ ప్రభుత్వానికిగాని ఏలోటూ లేదని వీరు స్పష్టంచేశారు.

తమ సంగతి ఐక్యరాజ్య సమితికి నివేదించాలనే ఉద్దేశ్యం నైజాం ప్రభుత్వానికిలేదని అసందిగ్ధంగా చెప్పగల రా అన్న ప్రశ్నకు నైజాం ఏజెంట్ జనరల్ ఈ విధంగా సమాధానం ఇచ్చారు.

"సంస్థానములో జనబాహుళ్య నిర్ధారణ ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణ క్రిందగాని అంతర్జాతీయ వ్యాపకస్థాన ఆధ్వర్యానగాని జరుగవలెననే మా ప్రభుత్వం ఇదివరలోనే ప్రకటించియున్నది.

"కాని హైదరాబాద్‌కూ భారతదేశానికి సమాధానము కుదరగలదనే నమ్మకం ఉన్నది గనుక ప్రస్తుతానికీ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి నివేదించడం అనేది లేదన్నారు"

విదేశ వ్యాపారం విషయంలో హైదరాబాదు స్వాతంత్ర్యాన్ని కోరుతూ ఉన్నదా అని అడగ్గా హైదరాబాదులో తయారయ్యేసరుకు సంస్థానావసరాలకోసం, మిగతా భారతదేశానికి ఇవ్వడమానేసీ, అప్పటికి మిగతఉంటే ఇతరదేశాలకు ఎగుమతి చేయడమానేసీ నవాబ్ యార్ జంగ్ వివరించారు. హైదరాబాదు ద్రవ్య చలామణి విషయాల్లో భారత రిజర్వు బ్యాంకుద్వారానే వ్యవహరిస్తుందని ప్రత్యేకం పేరే ఒక బ్యాంకును స్థాపించదని వీరు అన్నారు

ఎం. బి. గౌతం ప్రకటన

హైదరాబాద్, జూన్ 25. "ఇండియాతో సంఘర్షణకు దిగు తలంపును విడ

(3వ పేజీ చూడుడు)

బెర్లిన్‌లో రష్యన్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సొకొలవిస్కీ అరెస్టు, విడుదల

అమెరికన్ పోలీసు లచర్య

బెర్లిన్, జూన్ 26 సోవియట్ మిలిటరీ గవర్నరైన మార్షల్ సొకొలొవిస్కీని నిన్నసాయంత్రం అమెరికన్ అక్రమిత బెర్లిన్ నగర ప్రాంతంలో, అమెరికన్ మిలిటరీ పోలీసులు అరెస్టుచేసిరి కాని అమెరికన్ మిలిటరీ గవర్నర్ లూసియస్‌క్లే ఉత్తరువుపైన విడిచిపుచ్చిరి

మార్షల్ సొకొలొవిస్కీ కారు అమెరికన్ అక్రమిత నగరప్రాంతంలోకి వచ్చుటచే, అమెరికన్ మిలిటరీ పోలీసులు, మార్షల్ కారును ఆపి, ఆయనను మిలిటరీ పోలీసు స్టేషనుకు తీసుకొనివెళ్లిరి. సొకొలొవిస్కీ కారును అటకాయించి, ఆయనను అరెస్టు చేసినట్లు, అమెరికన్ కర్నల్ ఒకడు పోలీసు స్టేషనునుంచి టెలిఫోన్ ద్వారా, అమెరికన్ మిలిటరీ గవర్నర్ లూసియస్‌క్లేకు తెలియపర్చగా, మార్షల్ సొకొలొవిస్కీని వెంటనే విడుదల చేయవలసిందిగా క్లే ఉత్తరువు చేసెను

మార్షల్ సొకొలొవిస్కీకి క్షమాపణ లేఖను పంపినట్లు క్లే వెల్లడించెను

పశ్చిమ బెంగాలులో గ్రామారోగ్య కేంద్రాలు

ఆరోగ్యశాఖాధికారి ప్రకటన

కలకత్తా, జూన్ 26 పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపల 700 గ్రామ ఆరోగ్య కేంద్రములను నిర్మించనున్నట్లు ఆరోగ్యశాఖా డైరెక్టరు పి. కె. ఘర్జీ నేడు ప్రకటించెను. ఒక్కొక్క కేంద్రమునకు 4 రోగి మంచములు కల ఆస్పత్రి యుండును. మొత్తముమీద 700 కేంద్రములలో 180 క్రొత్తగా నిర్మింపబడి, 510 పాతవి నవీనముగా మార్చబడును. మిగిలిన 60 కాణా కేంద్రములుగా నుండును.

ఈ కార్యక్రమమునకు 2 కోట్ల 20 లక్షల రూపాయల ఖర్చు అగునట.

"కాంగ్రెసును విచ్ఛిన్నంచేసినవారు దేశాన్నే విచ్ఛిన్నం చేస్తున్నారు"

ప్రస్తుతసమయంలో ప్రజలందరూ ఏకాగ్రచిత్తులై పనిచేయాలని పటేల్ హెచ్చరిక

నేటిప్రమాదమునుండి గట్టెక్కడానికి ఐక్యతఅత్యంతావశ్యకం

లక్నో, జూన్ 26. "నా చూపుకు అందినంతలో భారత దేశమును ఏకముగ, ఒక్కటిగ ఉంచగలిగినశక్తి, సంస్థ ఒక్క కాంగ్రెస్ మాత్రమే కన్పించుచున్నది. మీరు కాంగ్రెసును విచ్ఛిన్నము చేసిన మీరు దేశమునే విచ్ఛిన్నముచేసిన వారగుదురు. విమర్శ అనునది ఉండరాదనీ నా అభిమతము కాదు. అలా చెప్పుట నా పనిగాదు. వాస్తవమునకు విమర్శలేక ఏ ప్రభుత్వము వర్ధిల్లజాలదు.

"మనమ సామాన్య ప్రభుత్వములకు అంతంతమాత్రముగా పాధ్యపడవట్టి అవాంతరముల వెన్నింటినో అధిగమించితిమి అయినను జాతిజనకుని మరణమువలన దేశము నంతను అంధకారమే ఆవరించి యున్నది ఇట్టి పరిస్థితులలో కొత్త సమస్యల సృష్టించుట, ప్రతిబంధకములను కల్పించుటగాక, ప్రస్తుత మున్న సాంఘిక, ఆర్థిక కూపము నుండి దేశమును ఉద్ధరించు మహత్కార్యమున యావన్మంది సమైక్యము కావలెను. అదే ప్రతిఒక్కరి విధి, ధర్మము" అని భారత అధినివేశ ఉప ప్రధానామాత్యుడు సర్దార్ వల్లభాయ్ పటేలు నేడు వెల్లడించిన ఒక దీర్ఘ ప్రకటనయందు హెచ్చరించెను

"ప్రస్తుతము సంయుక్త రాష్ట్రములందనేక నియోజకవర్గములనుండి రాష్ట్ర శాసనసభకు ఉప ఎన్నికలు జరుగవలసి న్నది. ఈ వుప ఎన్నికలు ఎందుకు జరుగవలసివచ్చినవో, అందుకు కారణమైన పరిస్థితులేమో విచారించిన విచారము కలుగక తప్పదు ఇది అత్యంత శోచనీయమైన విషయం. ప్రస్తుతావసరము సమైక్యత, సర్వశక్తుల సంఘటితపరచుట అని నేను పలుమారులు ఉద్ఘాటించియుంటిని వివాదములకు, తర్కవితర్కముల కిది సమయము గాదు. మన విభేదములను విస్మరించి, ఏకలక్ష్యముతో, తపోదృష్టితో, ఏకచిత్తముతో నేడు దేశమును ఎదుర్కొనుచున్నట్టి వివిధ, అత్యంత ప్రధానసమస్యల పరిష్కారమునకు కలిసి కట్టుగ కృషిచేయవలసిన సమయమిది. మనము ఈ విధముగా పనిచేయకున్న దేశభవిష్యత్తుకే గాక, వర్తమానమునకు కూడ తీరని ముప్పును ఘటిల్ల

(8-వ పేజీ చూడుడు)

హైదరాబాద్‌కువెళ్లే విదేశీయులను ఆపివేసే అధికారం

సరిహద్దు జిల్లాలలో సి. పి. ప్రభుత్వచర్య

నాగపురము, జూన్ 26 : 1948 సం॥పు 'విదేశీయుల ఉత్తరు'వు వల్ల తమకు చేకూరిన అధికారము ననుసరించి మధ్య రాష్ట్రముల ప్రభుత్వమువారు హైదరాబాదు సరిహద్దుననున్న చాందా, ఆదిలాబాదు, బుల్దానా, యావత్‌మల్ జిల్లాలను 'సురక్షిత ప్రాంతము'లుగా ప్రకటించిరి. హైదరాబాదు సరిహద్దుననున్న ఈ నాల్గుజిల్లాలలో ఒక్క చాందా సి పి లో నున్నది. తక్కిన మూడు బేరారులో నున్నవి

గత కొలదిమాసములలో భారతయూనియను పౌరులుకానివారిని హైదరాబాదు వెళ్లనిచ్చుట అత్యంతము అనుచితమని భావింపబడుచున్నది. ఇట్టివారు నిజామ్ సేనలలోనో రాజకీయసంస్థలలోనో చేరుటకు వెళ్లుచున్నారని తెలిసియున్నప్పుడు వారిని పోనిచ్చుట అత్యంతము అనుచితము. కనుక హైదరాబాదు సరిహద్దున, ఈ రాష్ట్రములోనున్న నాల్గుజిల్లాలకు 1948 సం॥పు విదేశీయుల ఉత్తరువునందలి పరతులను వర్తింపజేయుట ఉచితమని తలపబడినది.

ప్రస్తుత స్థితిగతులలో భారతయూనియను పౌరులుకానివారిని హైదరాబాదు వెళ్లనిచ్చుట అత్యంతము అనుచితమని భావింపబడుచున్నది. ఇట్టివారు నిజామ్ సేనలలోనో రాజకీయసంస్థలలోనో చేరుటకు వెళ్లుచున్నారని తెలిసియున్నప్పుడు వారిని పోనిచ్చుట అత్యంతము అనుచితము. కనుక హైదరాబాదు సరిహద్దున, ఈ రాష్ట్రములోనున్న నాల్గుజిల్లాలకు 1948 సం॥పు విదేశీయుల ఉత్తరువునందలి పరతులను వర్తింపజేయుట ఉచితమని తలపబడినది.

జూన్ 30-న ఢిల్లీకి కాశ్మీర్ కమిషన్ ఉద్యోగి వచ్చే సూచన

ఇటీవలి సందేశాలకు ఇండియా సమాధానం

న్యూఢిల్లీ, జూన్ 26 ఐక్యరాజ్య సమితి కాశ్మీరు సంఘమువారినుండి నిన్న వచ్చినమూడు లేఖలకు నేడు ఇండియాప్రభుత్వమువారు తత్సంబంధ్యక్షునికి ప్రత్యుత్తరము పంపినట్లు తెలియుచున్నది. కమిషనుకును వారి సిబ్బందికిని అవసరమైన యేర్పాట్లుచేయుటకు కమిషను సిబ్బందిలో నొకడు జూన్ 30 వ తేదీన న్యూఢిల్లీవచ్చునని అనుకొనుచున్నారు తమ సభ్యుల గమనా గమనములకుగాను కమిషనువారు ప్రత్యేకముగా ఒక విమానమును అద్దెకు పుచ్చుకొనిరని తెలియుచున్నది. కమిషను వారికి యేర్పాట్లచేయుటకు కమిషనుకార్యదర్శి స్వకీయప్రతినిధి రిచర్డు సైమండ్సు జనవరి నుండి శుక్రవారమునాడు కరాచీ రావలసి యుండెను కాని ఆయన ఆదివారం సాయంకాలము వచ్చునని నమ్మకముగా తెలియుచున్నది.

కాశ్మీరుకమిషనులో ఈ క్రిందివారు సభ్యులు, ప్రత్యామ్నాయసభ్యులు, సలహాదారులు, కార్యాలయ సిబ్బంది యని తెలియుచున్నది

రికార్డో జె. సిరి—అర్జంటైనా ప్రతినిధి.
ఎగ్బర్టు గ్రాఫె—బెల్జియమ్ ప్రతినిధి.
హరీగ్రాఫే—ప్రత్యామ్నాయ ప్రతినిధి.
అల్ ఫ్రెడో లోనో—కొలంబియా ప్రతినిధి.
హర్మాండో సాంపర్—ప్రత్యామ్నాయ.
ఎమిలియో జోజస్ కార్బెల్—జకోస్లావేకియా ప్రతినిధి.
జె. క్లహార్ హుడ్లీ—అమెరికా ప్రతినిధి.
సి. హాలీఓక్స్—ప్రత్యామ్నాయ
మేజర్ ఫ్రాన్సిస్ స్మిత్—అమెరికా సలహాదారు.
జె. ఎస్. స్లీ ఆడమ్సు—సలహాదారుడు.
హారిసన్ ట్రూప్—కార్యదర్శి టైపిస్టు.
విలియమ్‌సన్—కార్యాలయ కార్యదర్శి టైపిస్టు.
ఎరిక్ కోల్బన్—ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరలు స్వకీయప్రతినిధి.
డా॥ ఆర్నాల్డు కన్‌స్టు—ప్రధానకార్యదర్శి
డా॥ హెన్రీబ్లోర్—డెప్యూటీప్రధాన కార్యదర్శి
ఆర్. రిచర్డు సైమండ్సు—సెక్రటరీ జనరలు స్వకీయప్రతినిధి సలహాదారు.
అలీఅఘాషీ—సహాయ కార్యదర్శి.
ఆర్థర్ జి. కాంబెల్—సహాయ కార్యదర్శి,
విలియమ్ ఫీలార్కు—ప్రచార శాఖాధికారి,
డా॥ ఫ్లాడోమిర్ శ్రాజర్—పరిపాలనా సంబంధమైనట్టి, ఆర్థిక సంబంధమైనట్టి విషయములలో సలహాదారు.

ఈ కింది రీసరు స్త్రీలు టైపిస్టులు—మిస్ ఎల్. ఏ. క్రాఫ్టు, మిస్ మెరీ ఎల్లింటన్, మిస్ సెసిలీ లీఫోర్టు, మారియల్ హన్నాలాయిసోతి, మిస్ పౌలైన వెల్జిన్.

బ్రిటిష్ సామ్రాజ్య విచ్ఛిత్తి

చర్చిల్ విలాపం; నెహ్రూప్రభుత్వంపై విమర్శ

లూటన్ జూన్ 26 "అరవ జార్జిరాజు భారత సార్వభౌమ బిరుదును పరిత్యజించుట అత్యంత విషాదహేతువైన సంఘటన. భారతదేశమున బ్రిటిష్ సామ్రాజ్యమును గాలికి వదలివేసిన సందర్భమున ఇప్పటికప్పుడె 50 లక్షలమంది తమ ప్రాణముల నర్పించి తత్ఫలితముల ననుభవించిరి. భారత ప్రజానీకము అనేక ఇక్కట్టులను, దారుణ చిత్రవధలను అనుభవింపవలసిన దయ్యెను" అని బ్రిటన్ మాజీ ప్రధాని కన్సర్వేటివ్ పక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్ నేడిచట జరిగిన పక్షప్రతినిధుల సభలో ఉపన్యసించుచు ఉద్ఘోషించెను

బ్రిటిష్ సామ్రాజ్య విచ్ఛిత్తికు విలపించుచు విన్‌స్టన్ చర్చిల్ తమ ప్రసంగములో ఇంకా ఈ విధముగ చెప్పెను

"ఈ దుస్సంఘటనలకు బాధ్యత అంతయు ఒక్క పక్షమువారిదే అని చెప్పుటకు వీలుగాకున్నను, సోషలిస్టులు అధికారము తమ హస్తగతమైన వెంటనే మనము ఎంత కాలముగనో కష్టపడి కట్టుకున్న ఆ అత్యద్భుత సామ్రాజ్య సౌధ నిర్మూలనా కలాపమునకు అపరిమితోత్సాహముతో ఉపక్రమించిరి వారు భారత ప్రజల అష్టకష్ట

(8-వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ కార్యవర్గసభ

న్యూఢిల్లీ, జూన్ 26 కాంగ్రెస్ కార్యవర్గం ఢిల్లీ ఏ. ఐ. సి సి కార్యాలయములో జూలై 1 వ తేదీ ప్రొద్దున 8-30 కు సమావేశమగును.

అస్సాం ఆహారమంత్రి నిరాహారదీక్ష

రాష్ట్రంలో ఆహార విషమపరిస్థితే కారణం

షిలాంగ్, జూన్ 26. అసామ్ ఆహారశాఖ మంత్రి శ్రీ ఒమియోకుమార్ దాస్ గారు ఆరురోజులనుండి ఉపవాసం చుచున్నారని నేడు వెల్లడిచేయబడినది.

రాష్ట్రమునందు విషమముగా నున్న బియ్యపు పరిస్థితి మరింత అధ్వాన్నమై నప్పుడు సామాన్యజనుల కష్టములలో పాలు పంచుకొనుటకుగాను ఉపవాసముచేయు అసాధారణ చర్యకు ఆహారశాఖ మంత్రి గడంగెనని తెలియుచున్నది. ఉపవాసము మానవలెనని మిత్రులు ఆహారశాఖమంత్రిని ప్రార్థించిరి. కాని యింతవరకు ఆయన ఉపవాసము మానలేదు.

నేడు పత్రికా ప్రతినిధుల సభకు హాజరైన శ్రీ ఒమియోకుమార్ దాస్ గారు చాలా బలహీనముగా నున్నట్లు కనబడెను.

అసామ్ ప్రభుత్వమువారు బియ్యపు కంట్రోలును నేటినుండి తొలగించిరి.

ధాన్యసేకరణము తగ్గుటచేత ఈ నిర్ణయము గావింపబడెను. రాష్ట్రం మొత్తం మీద జూచినయెడల పడ్డకొరత లేదేమియు లేదు. షిలాంగులో ఈ తోజన బియ్యము మణుగుకు 65 చొప్పున అమ్ముచున్నది

మీ గృహానికి

ఒక మోతన శోభ

ఒక నూతన కళ

మా ప్రత్యేక ఫ్యాక్టరీలో తయారయి రాజమండ్రి అందజేసిన మా ఎంపోరియములో లభించు మద్రాసు ప్రత్యేక బట్టలు. కనికర గృహాలంకరణకు సౌకర్యమగు నాణ్యతకు. అపరిమితమైన విజయము పొందగలదని నమ్మకము. మానవ సౌకర్య విధానమును తగినట్టి రంగులలో. కళకులలో తయారు చేయబడియున్నది.

మా ప్రత్యేక పత్రములను తెలుపుడి. దీర్ఘకాలము మన్నగలవి, చూడుటకు ముచ్చటగానుండునట్లు తయారు చేయబడినవి.

కిటికీ కర్టెన్లు, గుమ్మపు తెరలు, టేబిల్ క్లాత్స్, నాప్కిన్స్, అర్థరాత్రి, బెడ్ షీట్స్, పిల్లో కవర్స్, పిల్లోగిలాఫ్, టేబుల్ రన్నర్స్, కిటికీ తెరలు మొదలైనవి, టేబుల్ క్లాత్స్, దోమతెరలు, కుర్చీ కవర్లు, పత్రికీయాలు, దోమతెరలు పెట్టెలు, కిటికీ, అన్నిటా కొనుడి.

మద్రాసు కో-ఆపరేటివ్ హోండ్ లూం వస్త్రములు

ప్రసిద్ధమైన ఖరీదులలో ప్రత్యేక స్టాలు.

మద్రాసు పబ్లిసిటీ లూం సేల్స్ ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
జనరల్ సేల్స్ డిపార్టుమెంటు, 84, పాంతియన్ రోడ్డు,
ఎగ్మూరు, మద్రాసు.

భమిడిపాటి కామేశ్వరరావు రచనలు

నంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్క రూపాయి ఇవి ఇతరులవి నవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్నీ బుక్ షాపులలో దొరుకును. నవనవ్యతిలకవర్ ప్రెస్, రాజమండ్రి.

మీరు మొదటి రకపు

డ్రైవరుగా ఉండి గోలీ తగిలి

అలసు తప్పకుండా — డ్రైవరులోనికి గాలి కొట్టుట

అక్షరక్రమ పాలు

డ్రైవరులోనికి గాలి కొట్టుట: అక్షరక్రమ అలసు గ్రాంథ్ర డ్రైవరులో కొంత కాలం అరిగిపోయిన డ్రైవరులాని తీసి కొత్తగా డ్రైవరులాని తిరగవలసి గాలిని తీసుకొస్తారు —

అంటే ఒక్కటి కాకపోతే అలాగే పనిచేయగలదు కూడా. డ్రైవరులోనికి తప్పకుండా గాలి తగిలినట్లయితే డ్రైవరులోనికి గాలి తగిలి కొంత కాలం అరిగిపోయి డ్రైవరులాని తీసి కొత్తగా డ్రైవరులాని తిరగవలసి గాలిని తీసుకొస్తారు.

ఇండియా సూపర్ టైర్లు

కమ్యూనిస్టుల దురంతాలు

కె. బి. మీనన్ ప్రకటన

మదరాసు, జూలై 26: అఖిల భారత పోలిటికల్ పార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కె. బి. మీనన్ గారు యీ క్రింది ప్రకటన చేసిరి. "నేను జూలై 10 వారం రోజులపాటు ఉత్తర మలబారులోని చిరక్కల్, కొట్టయ్యం, కురుంబరనాడ్ తాలూకాలలో పర్యటించినాను. ఈ ప్రాంతాలలో కమ్యూనిస్టుల దురంతాల వలన ప్రజలు భయక్రాంతులగుచున్నారు. కమ్యూనిస్టుల యీ దుష్కార్యములనుండి తమను కాపాడుకొనుటకు గాను ప్రజలను పౌరరక్షణ దళములు నిర్మించినారు. ఈ దళముల నిర్మాణమునకు ఎక్కువ కృషిచేసినది సోషలిస్టులే. తరువాత కాంగ్రెసువారు పౌరరక్షణ దళముల నిర్మాణమునకు పూనుకొని సోషలిస్టులను నెట్టివేసినారు. కమ్యూనిస్టు పార్టీనుండి రాజీనామా నిచ్చినవారు ఈ దళములలో ప్రవేశించి పోలీసులతో కలసి, తమ పూర్వపు వ్యక్తిగతకక్షలను తీర్చుకొనుటకు గాను అర్ధరాత్రివేళ, అజ్ఞాతవాసం గడుపుచున్న కమ్యూనిస్టులను పట్టుకొనుట కను పేరుతో, అమాయకులను పేదజనులను ఇండ్లపైబడి వారిని అన్నివిధాలా బాధించుచున్నారు. కమ్యూనిస్టుల దౌర్జన్యమునకు కడపారి బలిఅయి దుర్భర జీవితమును గడుపుచున్న యీ బీదజనులు తిరిగి యీ దళములలో కొత్తగా చేరిన వాలంటీర్ల హింసలకు గురిఅగుచున్నారు. ఈ విషయమై ప్రభుత్వమును వెంటనే తగుచర్య తీసుకొనవలసిందని కోరుచున్నాను. పోలీసులు కూడ తమ హద్దులనుదాటి ప్రజలను హింసించుచున్నారు. బీదకమ్యూనిస్టు ఇండ్లను పరశురాము ప్రతి చేయుచున్నారు. కాని భాగ్యవంతులైన కమ్యూనిస్టుల జోలికి పోవుటలేదు. ఈ ప్రాంతములో కొగువుపరిస్థితులుకూడ ఏర్పడుచున్నవి. దాదాపు 100 కుటుంబాలు తినితిండి, కట్టబట్టలు ఉండుటకు యిల్లులేక అల్లాడిపోవుచున్నారు. ఈ నిరాధారులను రక్షించవలసిన బాధ్యత ప్రతిపౌరునిమీద ఉన్నది. పేద ప్రజలకార్యం సోషలిస్టుపార్టీ ఒక నిధిని ఏర్పాటు చేసినది. ఈ నిధికి విరాళము తీవ్రదనుచున్నవారు కె. టి. పాలేంద్ర జోషీ, న్యాయవాది, కెడ్మన్ స్ట్రీట్, చిగురుపాడు పంపగలరని కోరుచున్నాను.

నగరములో కమ్యూనిస్టుల అరెస్టు

చెన్నపట్నం, జూలై 26: నిన్నరాత్రి పైట్ హౌస్ సందిలి కమ్యూనిస్టు, కమ్యూనిస్టు ఆఫీసును పోలీసులు సోదాచేసి, కంకరన్ నాయర్, పంతానం, రాధాకృష్ణన్ గారలను అరెస్టు చేసిరి.

అరెస్టు

మదరాసు ప్రజారక్షణ చట్టంప్రకారం ఇరువురు మద్రాసు మెయిన్ స్ట్రీటుగారిని తిరుచిరాపల్లిలో పోలీసువారు అరెస్టుచేసిరి.

ఆత్మకూరు

ఆత్మకూరు జూలై 26: పెలుగోడు గ్రామంలో నలుగురు మంది కమ్యూనిస్టులను పోలీసు సబిన్స్పెక్టరు అరెస్టు చేసెను. వీరు కర్నూలుకు పంపబడిరి.

రాజమండ్రి

రాజమండ్రి, జూలై 25: పానిక్ కిగర్ కర్మాగార యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శులను, కమ్యూనిస్టులను అక్రమ ఆకుల పాపారావు, రెడ్డం ప్రకాశరావులను పోలీసులు అరెస్టు చేసిరి. స్వ. వి.

కమ్యూనిస్టుల అరెస్టు

నిడుదవోలు, జూలై 26: ఇటీవల జానూడి గ్రామంలో కాంగ్రెసువారి ఇళ్లపై కమ్యూనిస్టులు దాడి జరిపిన సందర్భంలో, గోళ్లమూడి పాడుగ్రామంలో పోలీసులు మరి 6 గురు కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి. స్వ. వి.

కోలవెన్ను

కోలవెన్ను, జూలై 25: ఈ గ్రామం నుండి 20 మంది కమ్యూనిస్టులు తమ పార్టీ సభ్యత్వములకు రాజీనామా యిచ్చి వారని గ్రామ కాంగ్రెసువారు తెలియజేసిరి.

సత్తెనపల్లిలో ప్రసూతి వైద్యశాల

విజయవాడ, జూలై 24: గుంటూరు కాథలిక్ మిషన్‌వారు సత్తెనపల్లిలో ఒక ప్రసూతి వైద్యశాలను నిర్మించుటకు నిశ్చయించినారు. ప్రసూతి వైద్యశాలల నిర్మాణ గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో ఒక ముఖ్యభాగం. కాబట్టి ప్రజలందరు విరివిగా విరాళము లిచ్చి యీ వైద్యశాల నిర్మాణయత్నమును విజయవంతం చేయవలసిందని కోరుచున్నాను. అని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శిగారు వ్రాసిరి.

కీ॥ శే॥ శ్రీ కె. జగన్నాథరావుగారు

విశాఖపట్నం, జూలై 25: వ్యవసాయ శాఖ డెల్టా డైరెక్టరు శ్రీ కె. జగన్నాథరావుగారు హృద్రోగంవలన నిన్న అరకులోయలో అకస్మాత్తుగా మరణించిరి.

కాంగ్రెసు ఆదర్శాలు

లచ్చన్నగారి ఉద్బోధ

తుంపాల, జూలై 22: "68 సం॥ నుండి ప్రజలు చేయుచు ప్రజల పక్షాన పనిచేస్తున్న జాతీయ కాంగ్రెసు, పేట్టుబడిదారుల, స్వార్థపరుల ప్రాబల్యము నకులోనై తన ఆదర్శములను విస్మరించినదని కొన్ని స్వార్థపూరిత రాజకీయ పక్షాలు చేయుచున్న ప్రచారం కల్ల" అని గోదావరిజిల్లా ఫ్యాక్టరీ లేబరుసీటు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి సర్దార్ లచ్చన్నగారు ఎన్నికల ప్రచార సందర్భంలో యిక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు చెప్పిరి. సభను ప్రారంభించిన స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ కె. సుబ్బరాజుగారు లచ్చన్నగారి కార్మికసేవను ప్రకటించిరి. కార్మిక కుటుంబంలో పుట్టి, కార్మిక జనోద్ధరణకై కృషి చేయుచున్న లచ్చన్నగారికే కార్మికులందరు ఓట్లనివ్వవలసిందని సుబ్బరాజుగారు విజ్ఞప్తిచేసిరి. సర్దార్ లచ్చన్నగారు మూడు దుర్దినములు 7 వజరుగను ఫ్యాక్టరీ లేబరుసీటు ఎన్నికలలో పోటీచేయునది వ్యక్తులు కాదనీ, దేశంలోగల ప్రధాన రాజకీయ పక్షాల పోటీ అనీ చెప్పిరి. ఈ రాజకీయ పక్షాలలో ఏ పక్షమును బలపరచుట ద్వారా తమ నిత్య జీవితావసరములు యీ తేరగలవో నిర్ణయించుకోవలసిన బాధ్యత కార్మికులదే. గత 68 సం॥ చరిత్రను పరిశీలించిన జాతీయ కాంగ్రెసు ప్రజల అభివృద్ధికి ఏ విధంగా కృషిచేయుచున్నదో స్పష్టపడగలదు. కాంగ్రెసు పెట్టుబడిదారుల, స్వార్థపరుల చేతుల్లో పడిపోయిందని సోషలిస్టులు, కమ్యూనిస్టులు ప్రచారము చేయుచున్న ప్రచారము పూర్తిగా కల్పితము. పారిశ్రామిక నిర్మాణ కార్యక్రమంలోని 14 అర్థిక, సాంఘిక పునర్నిర్మాణ సూత్రాలే నేటి జాతీయ కాంగ్రెసు ఆదర్శాలు. ఈ ఆదర్శాలు ఆచరణలో పెట్టినపుడే దేశంలో రామరాజ్యం ఏర్పడగలదు. జాతీయ కాంగ్రెసు అతుంతదీక్షతంగా స్వాతంత్ర్యము వచ్చినది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రజాప్రభుత్వము లేర్పడినవి. అధికారములోకి రాగానే ప్రజాప్రభుత్వాలు అనేక క్లిష్టపరిస్థితుల నెదుర్కొనవలసి వచ్చినది. ఈ పరిస్థితులలో కొన్ని స్వార్థపర రాజకీయపక్షములు దౌర్జన్యయుత విప్లవముద్వారా ప్రజాప్రభుత్వములను కూలద్రోసి అధికారమును హస్తగతం చేసుకొనవలెనని ప్రయత్నించుచున్నారు. ప్రస్తుత ప్రజాప్రభుత్వాలు కార్మికక్షేమ పథకాలను అమలుపరచుచున్నది. కార్మికులు ప్రభుత్వానికి అండగా నుండవలెను. కార్మికులందరు జాతీయ కాంగ్రెసు తమ సంస్థగా భావించి దానిని బలపరచవలెను. అని లచ్చన్నగారు చెప్పిరి.

తూర్పుగోదావరి జిల్లాలో లచ్చన్నగారి పర్యటన

కాకినాడ, జూలై 22: "దేశమునకు స్వాతంత్ర్యము వచ్చినది. ఇది రాజకీయ స్వాతంత్ర్యమే. దీనినాధారంగా తినుకొని ప్రజలందరు ఆర్థిక, సాంఘిక, నైతిక పురోభివృద్ధికి కృషిచేయవలెను. జాతీయ కాంగ్రెసు యీపురోభివృద్ధికి కృషిచేయుచున్నది. కాబట్టి ప్రజలందరు ముఖ్యంగా కార్మికులు జాతీయ కాంగ్రెసును బలపరచవలెను." అని సర్దార్ లచ్చన్నగారు తూర్పుగోదావరిజిల్లా తుని, కత్తిపూడి, గొల్లప్రోలు, పిఠాపురం, పత్తిపల్లి, ఉప్పాడ, కార్మిక కేంద్రములలో ఎన్నికల ప్రచార సందర్భంలో జరిగిన బహిరంగసభలలో ఉపన్యసించుచు చెప్పిరి.

లచ్చన్నగారి పర్యటన

పామర్రుపోట, జూలై 24: విశాఖ, గోదావరిజిల్లాల ఫ్యాక్టరీ లేబరు సీటు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి సర్దార్ గౌతులచ్చన్నగారు తమ తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంలో నిన్న పెద్దాపురం, ప్రత్తిపాడు, కిర్లంపూడి, పామర్రుపోట పట్టణములలో పర్యటించిరి. ఆ సందర్భమున జరిగిన కార్మికసభలలో లచ్చన్నగారు కార్మికులందరు తమ పురోభివృద్ధికొరకు జాతీయ కాంగ్రెసునే బలపరిచవలసిందని ఉద్బోధించిరి.

అగ్నిప్రమాదబాధితులకు సహాయం

నిడుదవోలు, జూలై 22: మాచవరం అగ్నిప్రమాదంలో నష్టపోయినవారికి ఒక్కొక్కరికి గాండు తాడిపెట్లను, 200 తాటి ఆకును యివ్వవలసిందిగా పామర్రు తాసిల్దారుగారు కలెక్టరుగారికి సిఫార్సుచేసిరి. (స్వ. వి.)

గాంధి చిత్రపటావిష్కరణ

బళ్లారి, జూలై 21: నేడు స్థానికజిల్లా కోర్టుహాలులో జిల్లా జడ్జి ఎ. ఎస్. పి. అయ్యర్‌గారు గాంధీజీ చిత్రపటమును ఆవిష్కరించిరి. తిరువాడి జిల్లా కలెక్టరు ఆనంతరావుగారు కె. ప్రభాకరరావుగారి చిత్రపటమును ఆవిష్కరించిరి. (స్వ. వి.)

ఇన్‌స్పెక్టరు భార్య హత్య కేసు

ముద్దాయికి సెషన్సు విచారణ

మదరాసు, జూలై 27: ఇన్‌స్పెక్టరు భార్య సేలమ్మగారును హత్యచేసిన నేరానికై కాశీ విశ్వనాథాన్ని (ముద్దాయి) సెషన్సు విచారణకు పంపాలని ప్రధాన మేజిస్ట్రేటు నిన్న తీర్పు చెప్పెను.

ముద్దాయి జనవరి 8 వ తేదీన మదరాసులోని, హోటలులో బసచేసి, పోలీసు ఇన్‌స్పెక్టరు ముత్తుస్వామిపిళ్లకు తనకు గల దూరపుబంధుత్వం అవకాశంగా తీసుకొని, ప్రకాశ అనే పిల్లవానితో కలిసి (యీ ముద్దాయి యింకా దొరకలేదు) జనవరి 11 వ తేదీన ఇన్‌స్పెక్టరు ఇంటికి పోయి, అతని సామానులు కట్టుటకు తోడ్పడెను.

ముద్దాయి, ఇన్‌స్పెక్టరు భార్య సేలమ్మగారును హత్యచేసి ఆమెనగలు చెండి వస్తువులు, యితర విలువగల వస్తువులు యింటినుండి తీసుకపోయినని చెప్పుటకు తగిన సాక్ష్యములగలవు. సందేహములేదు. సేలమ్మగారు చచ్చిపడియున్న పరిస్థితులను బట్టి యీ విషయం పూర్తిగా రుజువగుచున్నది. ఆమె గొంతు నులిమి చంపబడెనని డాక్టరు తెలిపెను. దొంగతనము రుజువయ్యెను. ముద్దాయికి దొంగతనంతప్పయింకో ఉద్దేశంలేదు. అతనికి దొంగతనం చేసియుండెనని రుజువుచేయుటకు సాక్ష్యమున్నందున, అతనికి హత్యచేసెనని తలంతచ్చును. అతనే హత్యచేసెనని చెప్పుటకు ప్రత్యక్ష సాక్ష్యంలేదు.

ముద్దాయి మదరాసు లాడ్జికి జూలై 8 వ 15 వ తేదీన 1 గం. వచ్చెనని అంతకు ముందు ముఖ్యస్థానం హత్య జరిగిన యింటి యాండాతను చూచినట్లు ఎదిరింటి వంటమనిషియు, మరికొందరు బసిల్లలు చెప్పియున్నారు. 11-30 నుండి సాయంత్రం 5 గం. వరకు ముద్దాయి తన యింటనుండెనని ఇన్‌స్పెక్టరు తెలిపెను. 11-30 గం. నుండి 12-30 గం. వరకు ఆ యింటి అతనుండెననుట చాల ముఖ్యమయిన విషయము. కడుపులో ఆరగని ఆహారం ఉండెనని డాక్టరు తెలిపెను. కనుక భోజనం చేసిన ఒక ఘంటలోగా చనిపోయినట్లు అందువలన రుజువయ్యెను. 15 వ తేదీ మధ్యాహ్నము చనిపోయియుండునని డాక్టరు సాక్ష్యంగల్ల తెలిపెను. అప్పుడా ముద్దాయి ఆ యింటనుండెను. 3 గం. అనగా ముద్దాయిమిత్రుడు ఆలందూరులో ఆమెయొక్క ఉంగరము రూ. 32 లకు విక్రయించిరి. దొంగిలించిన ఆస్తిఅంతియు ముద్దాయియొక్క ఉంపుడుకత్తె యింట తునిలో దొరికెను. కనుక అతనే హత్య చేసెననియు, దొంగతించెననియు రుజువగుచున్నది.

"సేలమ్మతో తనకు చిరకాల పరిచయ మున్నదనియు, తనతో సామె పండుకొని యుండుటకూడ ఇన్‌స్పెక్టరు ఆమెను చంపెననియు 14 వ తేదీన ఆమెను భర్త కొట్టెననియు, ముద్దాయి అంటాడు. భర్త తనతో నుండి నొల్లనందున, తాను వస్తువులన్ని యిచ్చేసి తనతో రాదలచిందనికూడ ముద్దాయి అంటాడు. ఈ వాగ్వాదం శేలక కల్పితం. సేలమ్మకు ముద్దాయికి పరిచయం వున్నట్లు సాక్ష్యంలేదు. ఇన్‌స్పెక్టరు వచ్చేవరకు రాత్రి 8 గం॥ లకే ముద్దాయి ఆమెతో పండుకొనెననుట నమ్మదగినది కాదు. వస్తువులు భద్రపరిచారకు ఆమె అతని కిచ్చినదో, ఒకగంటలోగానే ఒక ఉంగరం ఎందు కమ్మేస్తానో ఇన్‌స్పెక్టరులకి భార్యకు మనస్పర్థ అన్నట్లు ఒక్క సాక్షికూడ తెలుపలేదు. సేలమ్మ బలమయిన మనిషి, ఒక్క వ్యక్తి పీక నులిపి చంపలేదని, యితరుల సహాయంతో చంపబడియుండునని, ఆమె ఎదిరించి నిరోధించియుండునని, ఈ పరీక్షచేసిన డాక్టరులు చెప్పుచున్నారు. కనుక ముద్దాయి లిద్దరు హత్యచేసి, దొంగతనంచేసిరని నేను పూర్తిగ నమ్ముచున్నాను.

"భార్యాభర్తలు ఉదరలని అభిమానించినందు కామెను హత్య గావించి, పైగా ఆమెయొక్క నీలమును నిందించుచున్న ముద్దాయి మరింత నీచుడయ్యెను. కనుక ముద్దాయి పీనలకోడు 75 సెక్షను, 302, 397, సెక్షనులప్రకారం శిక్షార్హుడని మేజిస్ట్రేటు నిరాక్షేపణ చేసెను. రెండో ముద్దాయి ప్రకాశ్ యింకను దొరకలేదు.

భారత మహిళామండలి

విజయవాడ, జూలై 25: స్థానిక భారతి మహిళామండలి ధనసహాయార్థి పబ్లిక్ ప్రకటనను నిషేధించుచూ లోగ విజయవాడ పబ్లిక్ జనరల్ నాయకత్వంగాను అనులు జరిపిన ఉత్తరువు కొలపరమితి యీ నెల 20 తో అర్థరద్దు అయినది. కాబట్టి పబ్లిసిటీ డిపార్టుమెంటు మహిళామండలి వారుకు ఆదాయపన్నుగా రూ. 10 వేలు చెల్లించినట్లు తెలియజేయుచున్నాము. అని కార్యదర్శి మహిళామండలి కార్యదర్శిని శ్రీమతి కుమారి పద్మావతి గారు వ్రాసిరి.

NO. 6 OF A SERIES

భారతదేశపు 'వర్జీనియా' సంపద

'వర్జీనియా' అంటే భారతదేశం ఎల్లకాలం దిగుమతి కొంటుతూన్న ఒక విదేశీ పదమని అనుకోకండి. 'వర్జీనియా' అన్నది కేవలం ఒకజాతి పొగాకు. నేల, వాతావరణం అనుకూలించే చోట ఉత్పత్తి అయి ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నదంటే ఆశ్చర్యం లేదు.

నల్లమట్టినేల, ఒంగుమట్టినేల, మద్రాసు రాష్ట్రంలో కొన్ని ప్రదేశాలు శ్రేష్ఠమైనవి. గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉత్తమమైన వర్జీనియా పొగాకు పండించేందుకు అన్ని విధాలా ప్రశస్తమైన ప్రదేశాలు. 1945 లో మద్రాసు రాష్ట్రంలో పొగాకు పండించబడిన ఉన్నవి. 8,28,165 ఎకరాల ప్రదేశమని ప్రభుత్వం అంచనా వేసింది. ఇరవై బ్రహ్మాండమైన పొగాకుదలలో ఒక్క మద్రాసు రాష్ట్రమే భారతదేశపు విలువగల (flue-cured) పొగాకు పండిస్తుంది. ఇలాంటి పొగాకు భారతదేశపు పొగాకు కొనుగోళ్లు ఇతర దేశాలు పొగాకు కొనుగోళ్లు అక్కడ ఉన్నవి. ఇలాంటి పొగాక

ఒక్కరోజులో తొమ్మిదుగురి హత్య

మలయాలో కమ్యూనిస్టు పైశాచిక కృత్యాలు

సింగపూర్, జూలై 26: మలయాలో వివిధ ప్రదేశాలలో మూడు యూరోపియన్ తోటలు మరియు ఒక చైనా కుటుంబీకులు హత్యచేయబడిరి. కమ్యూనిస్టు ప్రేరేపిత, దౌర్జన్యకాండ ప్రారంభమైన తరువాత, ఇలాంటి, మరి దారుణమైనవి రోజూ. 7 గురు సాయుధ సైనికులు, గోదిమంటాక్ అధికారి లోంగ్ కీని తోటలోకి కాల్చి అన్నాం పోలీసుస్టేషన్ కాల్చివేసిరి. కోలాలంపూర్ సమీపంలోగా సెలాంగ్ జిల్లా యిరువురు చైనావారి మృతికి కారణములు కన్పించినవి. వీరి చేతులు కాళ్లు బంధించి దుండగులు కాల్చివేసిరి.

కోలాలంపూరుకు దక్షిణముగా సీలాంగ్ అనే గ్రామంలో ఒక చైనా వ్యక్తి కత్తిపోటు పడియుండెను. ఇక్కడ నిన్న మరియొక వ్యక్తి భూతి చేయబడెను. టియుపాంగ్ వద్ద ఇతనుపుర యూరోపియన్ ఎస్టేట్ యజమానులు హత్యచేయబడుటకు విఫలప్రయత్నం జరిగింది.

బర్మాలో కమ్యూనిస్టు విప్లవ ముఠాకు, ప్లాను తయారుచేసిన, కలకత్తా మహాసభ (అన్నియు ఆసియా యూజన మహాసభ) ముఖ్యులు కూడా ఒక ప్లానుతయారు చేసినదా అని క్రైస్ అనే వార్తా పత్రిక ఈరోజు ప్రశ్నించినది. కమ్యూనిస్టు లీజాంగ్ కలకత్తానుంచి మలయాకు తిరిగి రాగానే ప్రజాదళములోనికి వెళ్లెనని ఆ పత్రిక వర్ణించెను.

పెనాంగ్ పోలీసు అధికారికి బెదరింపు లేఖ

పెనాంగ్ పోలీసు ప్రధానాధికారిని హత్య చేసెదమని బెదరించుచూ, 'ప్రజా స్వామ్య స్వాతంత్ర్య దళములు' అను పేరిట కమ్యూనిస్టులు అయనకు ఒక లేఖ పంపిరి.

పోలీసు మిలిటరీ దళములలో బలప్రదర్శనమునకు రమ్మంటూ, పోలీసు ప్రధానాధికారిని కమ్యూనిస్టులు తమ లేఖ ద్వారా హెచ్చరించిరి.

"మలయా ద్వీపకల్పమంతటా పోలీసులారా! మీ వాళ్లందరిని విడుదలచేయుటకు మీకు ఒక నెల గడువు పంపుచున్నాము. ఈ గడువులోపల మీరు మీ వాళ్లను విడుదల కానిపక్షంలో మేము దయారాహిత్యులై మీపై యుద్ధము అని ఈ లేఖలో హెచ్చరించబడెను.

మలయాలో కల్లోలం ప్రజ్వలించినతి లాగాయతు ఏ కారణంలో నైతేనేమి, ఇప్పటి వరకూ 18 మంది సైనికులు 8 గురు యూరోపియన్లు వాళ్ళగావించబడిరి.

తిగుసుబాటు ముఖాదార్లు! ఆహారోత్పత్తి పెట్టి కాల్చివేయుటకు, సింగపూర్ పి. ఐ. బి. శాఖవారు ప్రత్యేక దళములను సమీకరించుచున్నారు. ఇటీవలే రక్షింపబడిన గూఢాచకములు, పెనాంగ్‌లో, భద్రతా రక్షణకు నియోగింపబడినవి. పోలీసు, మిలిటరీ సంస్థలకు కలకత్తానుంచి మలయాకు తిరిగి రాగానే ప్రజాదళములోనికి వెళ్లెనని ఆ పత్రిక వర్ణించెను.

డర్బాన్‌కు గాంధిజీ చితా భస్మ పాత్ర

పదివేలమంది భారతీయుల ఊరేగింపు

దాకర్ప్ లాండ్, (ట్రాంగన్యికా) జూలై 26: గాంధీమహాత్ముని చితా భస్మ కలశం కొంత ఒక భారతీయుడు తీసుకుని ఇక్కడకు గతరాత్రి తీసికొనివచ్చెను. భస్మ పాత్ర వాతావరణం ఊరేగించుచుండగా సుమారు 10 వేలమంది భారతీయులు నిక్కులు, హిందువులు, ముస్లిములు కలసి ఊరేగింపులో పాల్గొనిరి.

అతని ఓడ నేటిఉదయం తూర్పు ఆఫ్రికాలోని పోర్చుగీసు కేవులకు వెళ్లినది. అక్కడకూడ ఆ పవిత్రకలశం ఇదే విధముగా ఊరేగింపులు జరుగును. చిట్టచివ రకు భస్మపాత్ర డర్బాన్‌కు కొంపోబడును.

మైసూర్‌లో 220 అడుగుల ఎత్తుగల గాంధి విగ్రహం

బెంగుళూరు, జూలై 26: బెంగుళూరు, మైసూరు స్టేట్ కాంగ్రెస్‌లో జిల్లా పేట, చిన్న పట్టణాలకు నడుమనున్న ఎత్తయిన గుట్టపై గాంధీజీ శిలావిగ్రహాన్ని స్థాపించే పథకమున్ని మైసూర్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని గ్లోబ్ విలేకరికి తెలిసింది.

ఈ శిలావిగ్రహం 220 అడుగులు యెత్తుగా ఉంటుంది. మైసూరు విశ్వవిద్యాలయంలోని "సైకాలజీ ప్రొఫెసర్" డాక్టర్ ఎమ్. వి. గోపాలస్వామిగారు దీని పథకాన్ని తయారుచేశారు.—గ్లోబ్.

ముజాఫర్‌పూర్ మున్సిపాల్టీ కోరిక: ప్రభుత్వ నిరాకరణ

ముజాఫర్‌పూర్, జూలై 26: ముజాఫర్‌పూరు మునిసిపాలిటీవారి లౌనపాలు, గ్రంథాలయము, పార్కులకేగ్గు మార్చి శ్రీ గాంధీజీ పుస్తకాలయము, శ్రీ గాంధీబాగ్ అని పేర్లుపెట్టుకొనుటకు అనుమతి నియ్యవలసినదని ముజాఫర్‌పూరు మునిసిపల్ బోర్డు కోరిన కోర్కెను బీహారు ప్రభుత్వము త్రోసివేసినది. గాంధీ కార్యక్రమమును పాటించు కొద్ది సంస్థలకేతప్ప ఇట్టివి వచ్చిన ప్రతిదానిని గాంధివాదులకు తెలుపు చేయుట కూడదని ప్రభుత్వము తెలిపినది.

రెడ్డి విద్యార్థుల కు సహాయము

నెల్లూరు, జూలై 26: రెడ్డి కుటుంబాల విద్యార్థులకు ధన సహాయ మివ్వదలచిన నెల్లూరు సంస్థకు కార్యదర్శి ప్రయత్నము చేస్తున్నారు. కాకినాడ జగన్నాథ కాలేజ్ ఇన్‌స్టిట్యూషన్‌లో చదువు వారికి సహాయము చేయుటలో ఎక్కువ అభిమానము చూపబడును. సహాయము కావలసిన వారు 15-7-48 లోగా తమ్రింది చిరునామాకు వ్రాసికొనవలెను. కార్యదర్శి, రెడ్డి జనసంఘము, 2 డివిస్ట్రీట్, మైలాపూరు, మద్రాసు.

బర్లిన్ పరిస్థితి

(ఒక ప్రత్యేక తీరువాయి)

మిడే. పశ్చిమ బెర్లిన్ ప్రజలకు కావలసినంతగా, ఆహారపదార్థములను బొగ్గును విమానముల ద్వారా చేరవేయుట అసాధ్యమనని, దీనిని సాధించదలచినంతే రోజుకు కనీసం వేయి విమానాలైనా సరఫరా కార్యక్రమంలో వినియోగింపబడవలసి వచ్చునని, అధికారులు అభిప్రాయపడుచున్నారు.

బెర్లిన్ పశ్చిమ ప్రాంతములో విద్యుచ్ఛక్తి సరఫరా పూర్తిగా స్థంభించి పోకుండా ఉండేందుకుగాను, అమెరికన్ మిలిటరీ గవర్నరు నుంచి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కర్మాగారములకు బొగ్గు పంపబడుచుండును.

"రాకపోకల మార్గాలు తెరవాలి"

పాశ్చాత్య మిత్రమండలి ఆక్రమిత బెర్లిన్ ప్రాంతములకు రాకపోకల మార్గములను తెరువవలసిందిగా, బ్రిటిష్ మిలిటరీ గవర్నర్ సర్ రాబర్ట్ సన్ సోవియట్ అధికారులను ఈ రోజు అడిగెను: బెర్లిన్ ప్రజలు అవసరంగా నివార్యమైన, గరళకు లోనుకాకుండ చేయవలసిన దాని బాధ్యతంతా రమ్మన్నదేనని రాబర్ట్‌సన్ హెచ్చరించెను.

ఈ సాయంత్రం రాత్రి సోవియట్ అధికారుల దృష్టిలో యేమాత్రమును రాలేదు. పశ్చిమ నివాసులకూడా కన్పించలేదు. కాని సోవియట్ రంగంలో రష్యన్ ప్రాంతంలో ద్రవ్య సంస్కరణ మార్పు ఆలస్యమవుతుంది. పశ్చిమ సోవియట్ మండలంలో ప్రజలు కొంతమంది పనులకు తిరిగి వచ్చినట్లు అనుమానించుచున్నారు. ఇక పైదరాబాదు సంస్థానం: ముంగిట, అతి ప్రాచీన సైన్యసంస్థానం. 170 లక్షలమంది ప్రజలున్నారు. మిలిటరీ దళ్ళిచ్చిన ఆదేశాలయందు భారతప్రభుత్వం ఈ సంస్థానముపై ప్రయోగించుచున్నదను బోలీసు అనగా కొనుటనే ఒప్పలేదు చేయుచున్నది.

దళ్లి ప్రపంచ రాజకీయములను, కమ్యూనిస్టు దుష్ప్రచారించి ఓర్పుగా ఆలోచించేలా.

బెజవాడవద్ద నైజాం సైనికులదాడి వార్త

హైద్రాబాద్ సైనిక కార్యాలయ ఖండన

హైదరాబాదు, జూలై 26: భారత యూనియన్ భూభాగముపై హైదరాబాదు సైన్యములు అక్రమంగా దాడులు జరిపినవని విజయవాడనుండి వచ్చిన వార్తల వాధారంగా భారతపత్రికలు చేసిన ప్రకటనలను హైదరాబాదు సైనికప్రధాన కార్యాలయమువారు ఖండించుచున్నారని హైదరాబాదు ప్రభుత్వం నేటిప్రొద్దున ఒక ప్రకటన చేసినది.

జూలై 28వ తేదీన భారత భూభాగంలో జరిగినట్లు ఆరోపించిన సంఘటన భారత భూభాగంలోకాక మధిరకు ఆగ్నేయంగా, హైదరాబాదు పరిధిలోనున్న కొండుపల్లి లోపలఉన్న రాయపట్నం అనే గ్రామంలో జరిగినదనీ, అక్కడి మార్గము ఇగుడుగామండుటచే హైదరాబాదు ప్రభుత్వ తూర్పుపంచిన ప్రకారము పరిపాలకులు మైళ్లు ఎనుకకు సైన్యములు తిగ్గకపోయినదనీ, ఇక్కడికప్పు ప్రతిఇతర చోటులందు హైదరాబాదు సైన్యములు భారతీయూనియన్ పరిధులను అతిక్రమించినవన్న ఆరోపణ కూడా శుద్ధకల్పితమనీ హైదరాబాదు సైనికులు తమ్మట్లు ఆ ప్రకటన తెలియజేయుచున్నది. స్వ. వి

కొల్హాపూరు పోలీసు ఉద్యోగి అరెస్టు: విడుదల

కర్నూలు, జూలై 26: నైజామ్ భూభాగంలో ఉన్న కొల్హాపూర్ సంస్థానమునకు చెందిన పి. చలపతిరావు అనే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు, రాజాసాహెబ్‌ను, మహారాణిని కలుసుకొనుటకు తెలంగాణాకు వచ్చుచుండగా, నిన్న కర్నూలుజిల్లాలోని నందికొట్కూరు దగ్గర స్థానిక పోలీసులు నిర్బంధించి కర్నూలుకు తీసుకొనిరి. కాని చలపతిరావును ప్రశ్నించి ఆతడు సద్దేశ్యమున్న కారణములను పరిశీలించినమీదట అతనిపై అనుమానము అనవసరమని తోచుటచే వేటి ఉదయము అధికారులు అతనిని విడిచిపెట్టిరి.

తూర్పారము నందికొట్కూరులో 81 మంది ముస్లిం గూండాలను, 8 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేసిరి. (స్వ. వి.)

లాల్‌గూడా వర్క్‌షాపులో కార్మికుల సమ్మె

